5 కోట్లు దాటిన ఐటీఆర్ ఫైలింగ్

న్యూఢిల్లీ, జూలై 27: దేశవ్యాప్తంగా ఆదాయ పన్ను చెల్లించేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఇప్పటి వరకు 5 కోట్లకు పైగా ఐటీ రిటర్నులు దాఖలు చేశారని ఆదాయ పన్ను శాఖ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. గతేడాది దాఖలు చేసినవారికంటే ఇది 8 శాతం అధికం. ఈ శుక్రవారం ఒక్కరోజే 28 లక్షల మంది ఐటీఆర్ ఫైల్ చేశారు.

ఆభరణాల వ్యాపారంలోకి బిర్లా గ్రూపు

న్యూఢిల్లీ, జూలై 27: ఆభరణాల వ్యాపారంలోకి అడుగుపెట్టింది ఆదిత్యా బిర్లా గ్రూపు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఆభరణాల మార్కెట్లోకి తాజాగా అడుగుపెట్టినట్లు, ఇండ్రియా బ్రాండ్‌తో రిటైల్ అవుట్‌లెట్లను ప్రారంభించినట్లు బిర్లా గ్రూపు చైర్మన్ కుమార మంగళం బిర్లా ఈ సందర్భంగా తెలిపారు. తొలి విడతలో ఢిల్లీ, ఇండోర్, జైపూర్‌లలో స్టోర్లను ప్రారంభించినట్లు, తర్వాతి క్రమంలో మెట్రో నగరాలకు విస్తరించనున్నట్లు ప్రకటించారు.

ఆవిష్కర్తలకు టీ వర్క్స్ దూరం

- నిధుల లేమితో ఇక్కట్లు.. సొంత నిధులే దిక్కు
- ఆశయాలకు గండికొడుతున్న కాంగ్రెస్ సర్కార్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 27 (నమస్తే తెలంగాణ): సృజనాత్మక ఆలోచనలకు భౌతిక రూపమే టీ వర్క్. ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. గత కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దేశంలోనే అతిపెద్ద ప్రోటోటైపింగ్ సెంటర్ ప్రస్తుతం ఆవిష్కర్తలకు దూరంగా నిలుస్తున్నది. రాయిదుర్గం నాలెడ్జ్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో మొదటి దశలో 78 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో గత ప్రభుత్వం టీ వర్క్స్‌ను నిర్మించింది. ఒకప్పుడు వెలుగు వెలిగిన ఈ ఆవిష్కరణల సెంటర్ ప్రస్తుతం వెలవెలపోతున్నది. రాష్ట్ర ప్రభుత్వం మారగానే అంతా తారుమారైంది. ఆవిష్కరణలు చేసుకోవాలంటే ఒక్కొక్కరు ఏడాదికి రూ.35 వేలు చెల్లిస్తేనే స్టార్టప్ కార్యకలాపాలు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని టీ వర్క్స్ నిర్వాహకులు ఖరాఖండిగా చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించకపోవడంతో సొంతంగా ఆదాయ వనరుల మార్గాలను అన్వేషించుకోవాలని ప్రభుత్వ పెద్దలే చెప్పడంతో టీ వర్క్స్ పరిస్థితి మొత్తం మారిపోయింది. గతంలో ఇక్కడ పని చేసిన వారంతా ఒక్కొక్కరుగా వెళ్లిపోతున్నారు.

ఆరు నెలల్లో అంతా తారుమారు..

సరికొత్త ఆవిష్కరణలతో ఎన్నో సమస్యలకు చక్కని పరిష్కారం చూపే ఔత్సాహికులు తెలంగాణ రాష్ట్రంలో వందలాది మంది ఉన్నారు. అలాంటి వారికి టీ వర్క్స్‌లో ప్రోత్సాహం కరువుకావడంతో వారి ఆందోళన చెందుతున్నారు. ఆరు నెలల్లోనే ఈ పరిస్థితి దాపురించిందని విమర్శిస్తున్నారు. టీ హబ్‌తో టెక్నాలజీ రంగంలో సరికొత్త ఆవిష్కరణలు చేస్తున్నట్లుగానే హార్డ్‌వేర్ రంగంలోనూ, ముఖ్యంగా సరికొత్త డిజైన్లతో భౌతిక ఉత్పత్తులను తయారు చేసే వారిని గుర్తించడంతో పాటు వారిని ప్రోత్సహించేందుకు టీ-వర్క్స్‌ను గత కేసీఆర్ ప్రభుత్వం వందలాది కోట్లను వెచ్చించి ఏర్పాటు చేసింది. ఇంత చేసి నా కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఔత్సాహికులైన ఆవిష్కర్తలకు మాత్రం ఇక్కడ అడుగు పెట్టాలంటే డబ్బులు కట్టాల్సిందే అంటున్నాయి. దీనిపై ఆవిష్కరణలు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు.

20 నిమిషాలు వై-ఫై ఉచితం

అంతర్జాతీయ రూట్లలో విస్తారా ప్రత్యేక ఆఫర్

న్యూఢిల్లీ, జూలై 27:అంతర్జాతీయ ప్రయాణికులకు శుభవార్తను అందించింది విస్తారా ఎయిర్‌లైన్స్. టాటా-సింగపూర్ ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ విమానయాన సంస్థ.. అంతర్జాతీయ ప్రయాణికులకోసం 20 నిమిషాల పాటు వై-ఫైను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించింది. ఆకాశంలో ప్రయాణించే సమయంలో ఇంటర్నెట్ సేవలు అందిస్తున్న తొలి దేశీయ విమానయాన సంస్థ విస్తారా కావడం విశేషం. ఆ తర్వాత కూడా ఈ ఇంటర్నెట్ సేవలు పొందాలంటే వీరికోసం సరికొత్త ప్లాన్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశీయ క్రెడిట్/డెబిట్ కార్డుల ద్వారా చెల్లించి ఈ ప్లాన్లను పొందవచ్చునని పేర్కొంది. ఈ సేవలు కేవలం బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్, ఎయిర్‌బస్ ఏ321 నియో విమానాల్లో మాత్రమే లభించనున్నాయి. వై-ఫైకి సంబంధించిన వన్‌టైం పాస్‌వర్డ్ ఈ-మెయిల్ ద్వారా ప్రయాణికులకు చేరవేయనున్నట్లు, ఈ వై-ఫై సేవలు మరికొంత కాలం పొందాలంటే ప్లాన్లను కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపింది. విమాన ప్రయాణం మరింత సుఖవంతంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ చీఫ్ కమర్షియల్ అధికారి దీపక్ రజావత్ తెలిపారు.

- బిజినెస్ క్లాస్, ప్లాటినం క్లబ్ విస్తార సభ్యులకు మరో 50 ఎంబీ డాటాను ఉచితంగా అందిస్తున్నది.
- జీఎస్టీ కలుపుకొని రూ.372.74 చెల్లించిన మిగతా ప్రయాణికులకు అన్‌లిమిటెడ్‌గా వాట్సప్, ఫేస్‌బుక్ సేవలు పొందవచ్చును.
- అలాగే జీఎస్టీ కలుపుకొని రూ.1,577 చెల్లించిన వారికి డాటా, ఆడియో, వీడియో స్ట్రీమింగ్‌ను సోషల్ మీడియా, వెబ్ ద్వారా పొందవచ్చును.
- జీఎస్టీ కలుపుకొని రూ. 2,707.05 ప్లాన్ కింద అన్‌లిమిటెడ్ డాటాను పొందవచ్చును.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayIndia

దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండరు ప్రకటన నం. 83/2024, తేది: 26.07.2024

స్టోర్స్ ఐటంల సరఫరా PUB/0724

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

దిగువ టెండర్లు ఆన్‌లైన్‌లో లభిస్తాయి. టెండరుదార్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్ దాఖలు చేయవలసినదిగా మరియు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించావలసినదిగా కోరడమైనది. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SD వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా సమర్పించిన ఆఫర్లు ఆమోదించబడవు. పోస్ట్‌ద్వారా ఆఫర్లు అందించబడవు. టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీ నుండి 14.30 గంటలు. ''అన్ని స్వదేశీ ఆఫర్ల కోసం www.ireps.gov.inలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే బయానా అంగీకరించబడతుంది.

టెండరు నం.	సంక్షిప్త వివరణ
67245008	15 టన్ యొక్క సరఫరా, స్థాపన, పని చేయించుట
67245009A	15 టన్ యొక్క సరఫరా, స్థాపన, పని చేయించుట
65245004A	డిజైన్, తయారీ, సరఫరా, స్థాపన
65235013B	డిజైన్, తయారీ, సరఫరా, స్థాపన
67245011A	సరఫరా, స్థాపన, పరీక్షించుట పనిచేయించుట
LM245488	బ్లేడ్ సర్వర్
62241213	గాల్వనైజ్డ్ M.S ట్యూబ్‌లు-నామమాత్రపు బోర్
30243621A	అప్పర్ ఫ్లాంజ్ యొక్క సెట్
LH246354	కమిన్స్ పార్ట్ నం. 28885542కు రేడియేటర్
67245013A	సరఫరా, స్థాపన, పరీక్షించుట
38243590A	బ్రేక్ బీమ్ కె. టైప్
LH246353	జనరేటర్ కోసం ప్రైమరీ స్ప్రింగ్ అప్పుటర్
30241949	గ్రామిటీ కాక్ 1/2' పౌడర్ కోటింగ్
90241104	హాట్-రోల్డ్ రౌండ్ స్టీల్ బార్
LH246368	ఎయిర్‌లో బిల్ట్‌తో బోగీ బోల్‌స్టర్ Arrgt
6024PT174	ఫిష్ ప్లేట్స్ కొరకు రేర్ కాంట్రాక్ట్
65245005	డిజైన్, తయారీ సరఫరా
25242826	M/s. ABB యొక్క కంట్రోల్ రిలే కంప్లీట్
60237876	8.5 T/o to T-1 కోసం PSC స్లీపర్స్
66246277	కనెక్టింగ్ ఎల్బో యొక్క సేకరణ
66246199	స్ప్రింగ్ లోడెడ్ సిలిండర్ యొక్క సేకరణ
66245409	మేగీ ఫ్లెక్సిబుల్ యొక్క సేకరణ
66245820	గేజ్ డిస్క్ సిలిండర్ల యొక్క సేకరణ
38241544	ఎయిర్ బ్రేక్ హోస్ కప్లింగ్
66245390	వాల్వ్‌ల్ మోటార్ల యొక్క సేకరణ
66246319	రింగ్, ఫ్లాంజెస్ యొక్క సేకరణ
66246351	వాల్వ్‌ల, పంపుల యొక్క సేకరణ
38243708	EL-60 వాల్వ్,కొరకు OH కిట్
67245014	డిజైన్ తయారీ, సరఫరా, స్థాపన
16241002A	EMDPt. 8423132కు ఫిల్టర్ ప్యూయెల్ ఆయిల్
33241137	వీల్ సెట్ ఎర్తింగ్ ఎక్విప్‌మెంట్
67245015	డిజైన్ తయారీ, సరఫరా, స్థాపన
18241881	ట్రాక్షన్ మోటార్ నాన్ డ్రైవ్ ఎండ్ బేరింగ్
18241880	ట్రాక్షన్ మోటార్ నాన్ డ్రైవ్ ఎండ్ బేరింగ్
67245010	సరఫరా, స్థాపన పరీక్షించుట
67245012	సరఫరా, స్థాపన పరీక్షించుట
38242373	బ్రాస్ వ్యాగన్ కొరకు బుష్ (బ్యాంజ్)
77241105	PU పెయింట్ జెంటియన్ బ్లూ
66246266	లాకింగ్ ప్లేట్ యొక్క సేకరణ

నోట్: టెండరు తెరుచు గడువు తేదీలు: క్ర.సం. 01 తేది: 01.08.2024, క్ర.సం. 02 నుండి 04 తేది: 08.08.2024, క్ర.సం. 05&06 తేది: 09.08.2024, క్ర.సం. 07 నుండి 11 తేది: 12.08.2024 క్ర.సం. 12 నుంచి 14 తేది: 13.08.2024, క్ర.సం. 15 & 16 తేది: 14.08.2024, క్ర.సం. 17 & 18 తేది: 16.08.2024, క్ర.సం. 19 నుండి 24 తేది 19.08.2024, క్ర.సం. 25 నుంచి 28 తేది: 20.08.2024, క్ర.సం. 29 తేది 21.08.2024, క్ర.సం. 30 తేది 22.08.2024, క్ర.సం. 31 తేది 26.08.2024, క్ర.సం. 32 నుంచి 34 తేది: 27.08.2024, క్ర.సం. 35 తేది 29.08.2024, క్ర.సం. 36 తేది 30.08.2024, క్ర.సం. 37 తేది: 04.09.2024 క్ర.సం. 38 05.09.2024 క్ర.సం. 39 తేది: 20.09.2024.

సవరణ

టెండరు నోటీసు నం. 82/2024 తేది: 19.07.2024. టెండరు నం. 76.24.1092 07.08.2024న గడువు. సంక్షిప్త వివరణ : సాలిడ్ MIG/MAG వెల్డింగ్ ఫిల్లర్ వైర్ గడువు తేది: 20.08.2024గా చదవబడుతుంది. ప్రస్తుతమున్న దానికి బదులుగా. టెండరు నోటీస్ నం. 80/2024 తేది: 05.07.2024. టెండరు నం. 38.24.2285, 22.07.2024న గడువు.

సంక్షిప్త వివరణ: 'K' టైప్ కాంపోజిషన్ బ్రేక్ బ్లాక్ గడువు తేది: 31.07.2024 గా చదువబడుతుంది. ప్రస్తుతమున్న దానికి బదులుగా. పైన పేర్కొన్న టెండర్లతో పాటు, దిగువున వివరువ కలిగిన ఇతర టెండర్‌లు రూ. 25 లక్షలు. వివరాల కోసం, పై రైల్వే వెబ్‌సైట్‌ను చూడవలెను.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్

టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0725

దిగువ తెలిపిన పనుల కోసం సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1. టెండరు కోరుతూ ప్రకటన నం.: C/E.29/TRD/SC/14/2024-25. **పని పేరు:** టెండరు నం. C/E.29/TRD/SC/14/2024-25, తేది: 24.7.2024. 1. PDPL-KZJ స్టేషన్ల మధ్య హాని కలిగించే ప్రదేశాల వద్ద రైల్వే ట్రాక్ యొక్క ఫెసిలిటేట్ క్రాసింగ్‌కు సబ్‌వేల ఏర్పాటుకు సంబంధించి TRD మోడిఫికేషన్స్. 2.ASAF-PDPL స్టేషన్ల మధ్య హాని కలిగించే ప్రదేశాల వద్ద రైల్వే ట్రాక్ యొక్క ఫెసిలిటేట్ క్రాసింగ్‌కు సబ్‌వేల ఏర్పాటుకు సంబంధించి TRD మోడిఫికేషన్స్. 3. BPQ-ASAF స్టేషన్ల మధ్య హాని కలిగించే ప్రదేశాల వద్ద రైల్వేట్రాక్ యొక్క ఫెసిలిటేట్ క్రాసింగ్‌కు సబ్‌వేల ఏర్పాటుకు సంబంధించి TRD మోడిఫికేషన్స్. 4. BPQ-KZJ సెక్షన్ యొక్క Br. నం. 318 DN, 366 UP, 245 DN మరియు 31 DN వద్ద PSC, స్లాబ్‌తో ప్రస్తుత స్టీల్ గర్డర్ల యొక్క రీప్లేస్‌మెంటుకు సంబంధించి ప్రతిపాదిత TRD మోడిఫికేషన్స్. 5. TRD మోడిఫికేషన్స్-లింగంపేట జగిత్యాల స్టేషన్ వద్ద ప్రతిపాదిత 3 మీటర్ల వెడల్పు FOB కి సంబంధించి TRD మోడిఫికేషన్స్ వైపు ఏర్పాటు చేయుట. 6. KZJ-HSP స్టేషన్ల మధ్య కి.మీ. 251/26-28 వద్ద Br. నం. 161 (DN) కోసం PSC స్లాబ్స్‌తో ప్రస్తుతమున్న 2x2.20 మీటర్ల స్టీల్ గర్డర్ల యొక్క ప్రతిపాదిత రీప్లేస్‌మెంట్. 7. HSP-OPL స్టేషన్ల మధ్య కి.మీ. 348/1-3 వద్ద Br. నం. 31(UP) కోసం PSC స్లాబ్స్‌తో ప్రస్తుతమున్న 2x2.20 మీటర్ల స్టీల్ గర్డర్ల యొక్క ప్రతిపాదిత రీప్లేస్‌మెంట్. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 41,10,067.24. **పూర్తిచేయు కాలం:** 90 రోజులు. **ముగింపు తేది:** 19.08.2024న 15:00 గం॥లు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.inకు లాగిన్ కండి.
2) టెండరు దార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) కాగోరు టెండరుదారులు అందరు టెండరు ఫారం మరియు బయానా ధరలను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చేయవలసిందిగా కోరబడివున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, TRD, సికింద్రాబాద్

టెండరు ప్రకటన నం. M217- STR- 06, తేది: 25.07.2024 PUB/0726

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్/ RYPS, దక్షిణ మధ్య రైల్వే, వ్యాగన్ వర్క్ షాప్, గుంటుపల్లి - 521 241 వారు ఇ-టెండరు కోరుతున్నారు.

టెండరు నం. M217 - STR - 06 తేది: 25.07.2024

వివరణ: 24 నెలల కాలవ్యవధి కోసం దక్షిణ మధ్యరైల్వే, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి వద్ద స్క్రిప్పింగ్ షాప్‌లో షెడ్యూల్ చేయబడిన పరిమాణాల ప్రకారం వ్యాగన్స్ యొక్క అన్ని రకాల క్లీనింగ్ మరియు స్క్రిప్పింగ్/కటింగ్.

పరిమాణం: టెండరు డాక్యుమెంట్‌లో తెలుపబడినది.

పూర్తి చేయు కాలం: 24 నెలలు.

టెండరు విలువ: రూ. 2,43,45,884.45 (రెండు కోట్ల నలభై మూడు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే)

బిడ్ సెక్యూరిటీ/బయానా: రూ. 2,71,700 (రెండు లక్షల డబ్బై ఒక్క వేల ఏడు వందలు మాత్రమే)

టెండరు డాక్యుమెంట్ ధర: ఉచితం

ఆఫర్ చెల్లుబాటు: తెరుచు తేదీ నుండి 60 రోజులు

టెండరు రకం: IRGCC - 2022 ద్వారా నిర్వహించబడే పని టెండర్.

టెండరు విధానం: ఓపెన్ టెండర్-సింగిల్ ప్యాకెట్

టెండరు ముగింపు తేది & సమయం : 19.08.2024న 15.00 గం.లు

టెండరు డాక్యుమెంట్ మరియు సవరణ కోసం: వెబ్‌సైట్ http://www.ireps.gov.in చూడండి.

కరస్పాండెన్స్ కోసం పోస్టల్ చిరునామా: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241, ఆంధ్రప్రదేశ్

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి

టెండరు ప్రకటన నం. CEE-P-SC-2x25-KCC-GNT-TEL, తేది : 25-07-2024 PUB/0727

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్ వారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం. 1. టెండర్ నం: CEE-P-SC-2x25-KCC-GNT-TEL-02. **పని వివరణ:** కృష్ణా కెనాల్ - గుంటూరు - తెనాలి సెక్షన్‌లో 160 KMPH కు వేగ సామర్థ్యాన్ని పెంచడం కోసం ప్రస్తుతమున్న 25KV OHE లో OHE మోడిఫికేషన్ పని కోసం డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించుట. **సుమారు విలువ:** రూ. 44,40,42,782.89/-, **ఆన్‌లైన్ ద్వారా చెల్లించవలసిన బయానా:** రూ. 23,70,200.00/-, **టెండరు ఫారం ధర:** రూ. లేదు. **పూర్తిచేయు కాలం:** 12 నెలలు (పన్నెండు నెలలు), **టెండరు తెరుచు ప్రదేశం:** సికింద్రాబాద్.

క్ర.సం. : 1. వివరణ: ఇ-టెండరు ద్వారా టెండరు ముగింపు (ఆన్‌లైన్) **సమయం:** 15:00 గం. **తేది:** 28.08.2024

క్ర.సం. : 2. వివరణ: ఇ-టెండరు ద్వారా టెండరు ముగింపు (ఆన్‌లైన్) **సమయం:** 15:30 గం. **తేది:** 28.08.2024

టెండర్ల దాఖలు కోసం తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మా వెబ్‌సైట్ http://ireps.gov.in దర్శించండి.

గమనిక: టెండరు డాక్యుమెంట్ల/సవరణ/అనుబంధంకు ఏవైనా మార్పులు అవసరమైతే పై వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయబడుతుంది.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ ప్రాజెక్ట్స్/ సికింద్రాబాద్

నం. NW/148/WIII/ టెండర్ ప్రకటన/2024-25, తేది: 25.07.2024 PUB/0728

క్ర.సం.1. టెండర్ నం. T-202425-2-038. అథారిటీ: Co-ord. **టెండర్ విలువ:** రూ. 10,50,31,159.80, బయానా: రూ. 6,75,200.00. **పూర్తిచేయు కాలం:** ఇరవై ఏడు నెలలు.

పని వివరణ: నాందేడ్ డివిజన్: ముద్గేడ్-ఆదిలాబాద్ సెక్షన్: (03) నెలల మొబిలైజేషన్ కాలం కలుపుకొని) 27 (ఇరవై ఏడు నెలలు) నెలలలో పూర్తి చేయవలసిన కాలానికి ADEN/NED's అధికార పరిధి కింద యాంత్రిక మార్గాల ద్వారా హోపర్/ట్రాఫిక్ బల్లాస్ట్ వ్యాగన్‌లోకి అదే లోడింగ్ మరియు హిమాయత్‌నగర్ (HEM) బిల్లాస్ట్ డిపో వద్ద 50mm గేజ్ హార్డ్ మరియు డ్యూరబుల్ మెషిన్ క్రష్డ్ స్టోన్ బల్లాస్ట్ యొక్క సరఫరా మరియు స్టాకింగ్. టెండరు ఫారం ధర: రూ. '0'

క్ర.సం.1. టెండర్ నం. T-202425-2-038. అదే తరహా పని (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు అవుతుంది): జోనల్ మెయింటెనెన్స్ పని మినహా ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పని, కలిగిన (i) మెషిన్ క్రష్డ్ శ్రేణీకృత రాతి కంకర లేదా రైల్వే ట్రాక్ బల్లాస్ట్ సరఫరా లేదా (ii) గ్రాన్యులర్ సబ్-బేస్ (GSB) వేయుట లేదా రిజిడ్ పేవ్‌మెంట్ లేదా ఫ్లెక్సిబుల్‌తో రోడ్డు యొక్క నిర్మాణం లేదా (iii) కాంక్రీట్‌తో ప్రధాన వంతెనల యొక్క సబ్‌స్ట్రక్చర్ లేదా సూపర్ స్ట్రక్చర్ మరియు ఫౌండేషన్ యొక్క నిర్మాణం.

పై టెండరు ముగింపు తేది: 19.08.2024న 15.00 గం.లు

సీనియర్ డివిజినల్ ఇంజినీర్/కో-ఆర్డినేషన్/నాందేడ్ A0922

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https//:ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

రెడ్డీస్ లాభం 1,392 కోట్లు

క్యూ1లో స్వల్పంగా తగ్గిన ప్రాఫిట్

ఆదాయంలో 14 శాతం వృద్ధి



హైదరాబాద్, జూలై 27: రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను రూ.1,392 కోట్ల కన్సాలిటేడెడ్ లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,403 కోట్ల లాభంతో పోలిస్తే ఒక్క శాతం తగ్గినట్లు పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ రూ. 7,673 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.6,738 కోట్ల కంటే ఇది 14 శాతం అధికం.

ఉత్తర అమెరికా కీలకం

కంపెనీ అంచనాలకుమించి రాణించడానికి ప్రధాన కారణంగా ఉత్తర అమెరికా. ఇక్కడ సంస్థ వ్యాపారం ఏడాది ప్రాతిపదికన 20 శాతం ఎగబాకి రూ.3,850 కోట్లు లభించాయి. నూతన ఔషధాలను ఇక్కడి విడుదల చేయడం, జనరిక్ వ్యాపారం వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కలిసొచ్చిందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. పలు ఉత్పత్తుల ధరలు తగ్గడంతో కొంత మేర ప్రభావాన్ని చూపాయి. అలాగే యూరప్ నుంచి రూ.530 కోట్లు సమకూరాయి. భారత్‌లో మందులను విక్రయించడంతో రూ.1,330 కోట్లు లభించాయి. ఏడాది క్రితంతో పోలిస్తే 15 శాతం వృద్ధిని కనబరిచింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి కంపెనీకి రూ.1,190 కోట్ల ఆదాయం సమకూరింది. అలాగే ఫార్మా స్యూటికల్స్ సర్వీసులు, యాక్టివ్ ఇంగ్రిడియంట్స్‌తో రూ.770 కోట్లు లభించాయి.

- అంతర్జాతీయంగా జనరిక్ ఔషధాల విక్రయాల్లో 15 శాతం వృద్ధి నమోదైంది. నూతనంగా పలు ఔషధాలు విడుదల చేయడం ఇందుకు కలిసొచ్చింది.
- కంపెనీకి వచ్చిన మొత్తం ఆదాయంలో రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం 8.1 శాతం కేటాయించింది.
- అంతర్జాతీయంగా బయోసిమిలర్స్‌తోపాటు జనరిక్ ఔషధాల అమ్మకాలుభారీగా పెరిగాయి.
- అమెరికాలో మూడు నూతన ప్రొడక్ట్‌లను విడుదల చేసిన సంస్థ.. యూరప్‌లో 12 ఔషధాలు అందుబాటులోకి తీసుకొచ్చింది.

అంచనాలుమించిన ఐసీఐసీఐ బ్యాంక్

న్యూఢిల్లీ, జూలై 27: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.11,059 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. 2023-24 ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.9,648.2 కోట్ల లాభంతో పోలిస్తే 14.62 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.38,763 కోట్ల నుంచి రూ.45,998 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. నిర్వహణ ఖర్చులు రూ.24,624 కోట్ల నుంచి రూ.29,973 కోట్లకు పెరిగాయి.

- బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.36 శాతంగా(రూ.28,718.6 కోట్లు) నమోదయ్యాయి.
- నికర ఎన్‌పీఏ 0.42 శాతం (రూ.5,377.8 కోట్లు) నుంచి 0.43 శాతానికి(రూ.5,684.8 కోట్లు) పెరిగాయి.
- మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.1,332.18 కోట్ల నిధులను వెచ్చించింది.

స్కోల్కోవో ఇన్నోవేషన్ సెంటర్‌తో టీ హబ్ జట్టు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 27 (నమస్తే తెలంగాణ): టీ హబ్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న స్టార్టప్‌లకు రష్యాలో అవకాశాలను కల్పించేందుకు రష్యా ఇన్నోవేషన్ సెంటర్ స్కోల్కోవోతో టీ హబ్ వ్యూహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి, వివిధ రంగాల్లో పరిశోధన సహకారాలను అందించేందుకు మాస్కో కేంద్రంగా పనిచేస్తున్న స్కోల్కోవో ఇన్నోవేషన్ సెంటర్‌తో కలిసి పనిచేయనున్నామని టీ హబ్ ప్రతినిధి తెలిపారు. రష్యాలో మన స్టార్టప్‌లు తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఈ ఒప్పందం దోహదం చేయనున్నదన్నారు.

హైదరాబాద్‌లో గ్లిడా చార్జింగ్ హబ్

హైదరాబాద్, జూలై 27: దేశంలో అతిపెద్ద ఈవీ చార్జింగ్ సదుపాయాల సంస్థల్లో ఒకటైన గ్లిడా..హైదరాబాద్‌లో అతిపెద్ద ఈవీ చార్జింగ్ హబ్‌ను ప్రారంభించింది. శంషాబాద్ విమానాశ్రయానికి అత్యంత సమీపంలో ఏర్పాటు చేసిన ఈ హబ్‌లో ఒకేచోట 102 చార్జింగ్ పాయింట్లను నెలకొల్పింది. ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ శనివారం ప్రారంభించారు. ఒకేసారి 102 కార్లను రీచార్జి చేసుకోవచ్చును. ఈ హబ్‌లో 200 కిలోవాట్ల అల్ట్రాఫాస్ట్ చార్జింగ్ ఒక్కటి నెలకొల్పిన సంస్థ.. 60 కిలోవాట్ల డ్యూయల్ గన్ డీసీ చార్జర్ 28 ఉండగా, 30 కిలోవాట్ల డీసీ చార్జర్లు 8 ఉన్నాయి.

31 నుంచి ఎడ్‌సెట్, పీఈసెట్ కౌన్సెలింగ్

హైదరాబాద్, జూలై 27 (నమస్తే తెలంగాణ): టీజీ ఎడ్‌సెట్ ద్వారా బీఈడీ కాలేజీల్లో, పీఈసెట్ ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో ప్రవేశాలకు ఈ నెల 31 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నది. టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ